## ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః

**ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 20.12.2021 ః**

**ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః**

**ః గానం : శ్రీమతి నల్లాన్ చక్రవర్తుల శ్రీదేవి, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారిణి, తి.తి.దే. ః**

**01.** పల్లవి : జిలిబిలి చిరునవ్వు మోమున చిందులాడు హరిన్నుతింపుడీ ।
సలిపెగా మధురాపురమ్మున చల్లగా చక్రవర్తిత్వమును ॥
॥ జిలిబిలి ॥

**02.** చరణం : ప్రకటిత మాయా చేష్ఠితుడై యమున దరిని చరించు వాడై ।
సకల యాదవ భూషణుండగు శౌరి చింతన చేయ రండిక ॥
॥ జిలిబిలి ॥

**03.** చరణం : కాంత యశోద గర్భశుక్తి ముక్తాఫలంబై ముళ్ళ రజ్జువు ।
చేత బంధితుడైన శ్రీహరి చేరి పుష్పము లొక్క పెట్టున ।
రీతిదొలగి అతని పదముల రెప్పపాటు కాలమున రువ్వి ।
చేతులు జోడించిన కల్మష జాతమంతయును సమసిపోవు ॥
॥ జిలిబిలి ॥

\- - -